

సింహపురి ముద్రాక్షరశాల ...

1924.

... 0-3-6

ఉపోద్ఘాతము

అనేకజన్మములనుండి [illegible] పాపపుణ్యములను తెలియక
మను [illegible] మను ఆత్మానాత్మ విచారణ చేయు
[illegible] తెలిసికొనిన నగ
జన్మ [illegible] సంపదములు [illegible]
[illegible] విచారించవలసిన సంగతి యొక్కటి యీమానవజన్మను
[illegible] తెలియక, [illegible] జన్మలకు పోవు. ఇం
తకు [illegible] జన్మ [illegible], [illegible] మనము పరజీవిని
[illegible] యొకరు [illegible] లేకపోవుచున్నది. ఇన్ని
[illegible] చినవారము యీపాపము [illegible] దెత్తురు మానవుల
[illegible] తో [illegible] దుర్గ్రహమైనటువంటి యీపరిక

మలిన శరీరమును పోషించుటయును తర్వాత యీపాపకుటుంబమును విడచి యితరజీవులతోడ్పాటు చనిపోవడమున్ను విచారించగా వ్యాఘ్ర పశుపక్షి క్రిమి కీటకములతో సమమని చెప్పుటకు యేమిన్ని సందేహము లేకున్నది. అట్లయిన మనపూర్వులు నరజన్మశ్రేష్టంబని చెప్పినమాట ఉత్తదగునా లేదు, యెట్లనగా వ్యాసులు వాల్మీకులు వశిష్టులు భరద్వాజులు గౌతములు అత్రిజనకజ విభీషణ ప్రహ్లాద అంబరీష శుక శౌనక పరీక్షిత్తు ఖట్వాంగద రుక్మాంగద అర్జున విశ్వామిత్ర అగస్త్య అజామిళ శబరి కుచేల భృగుడుమృకండు హనుమంతుడు గయుడు సానందుడు కణ్వ గాంగేయ బలి నారద తుంబురుడు మొద లుగాగల పూర్వపు మహానుభావులు గాక యిటీవల కలియుగములో ప్రసిద్ధిజెందినమహానుభావులు బ్రహ్మంగారు పోతులూరయ్య సిద్ధయ్య మస్తాను హజరత్తు మీరయ్య పెద్దదాసు రామదాసు కబీరుదాసు కమాలుదాసు కాళిదాసు చిక్కయ్య శంకరుడు శారంగధరుడు వెంగ మ్మగారు వేమనగారు యీశ్వరమ్మగారు గోవిందమ్మగారు నాసరు గారు జ్ఞానానందులు సత్యానందులు నిత్యానందులు సదానందులు సక్కుబాయి మీరాభాయి రామాభాయి గోవిందయ్య గోరాభాయి మొదలుగాగల యిటువంటిమహానుభావులు యికనెందరో కోట్లకొలది నిత్యానిత్యమును విచారించి జగద్వ్యాపకమైన పరమాత్మని స్వరూప ములో ఐక్యసంధానులయి తరుగులేని నిత్యానంద పరిపూర్ణామృతమును పానముచేయుచున్నారట యిన్నిజీవులున్న మనుజులే మోక్షము జెందిరి. గాని యితరజీవులేవియును మోక్షమును జెందినటుల చెప్ప వదు గాని యిప్పుడు మనకండ్ల యెదుటగాని చూచినదేదియును లేదు యెవ్వరు చెప్పనులేదు. గాన నరజన్మమే మిగుల శ్రేష్ఠంబని చెప్పుటకు చెల్లినది గనుక నరులు విచారించవలసిన మోక్షసాధనయొక్కటి మనము మన కండ్లయెదుట యొకస్త్రీ గర్భమునుంచి మరియొక

బాలికయో బాలుడో వచ్చుటను చూచుచున్నాముగదా ఆబాలి
కు యాగర్భములోనికి నెట్లువచ్చె నాగర్భముచేరకముందు యెచ్చట
నుండెను. తల్లిగర్భము చేరనంతిగదా శరీరమువచ్చి రూపమాయె
తత్పూర్వమా నాతనికి రూపమెట్లుండె పోని అట్లేకదా మనము మన
తల్లి గర్భములోనుంటిమి. మనము మన తల్లిగర్భమునకు రాకముం
దెక్కడనుంటిమి సరే పుట్టితిమి బాల్యమందున యేమియు తెలియక
మందునేల తర్వాత యవ్వనమున పడకామ మోహములచే నిండి
యుండనేల కౌమారమున సంసార జలధిలోపడి ద్వంద్వాద్వంద్వములు
గారాగౌరములు సుఖదుఃఖములు కలిమిలేములు మొదలుగాగల
యాశలోపడి యేడ్వనేల వార్ధక్యమున శరీర అవయవములు బలహీన
మై విషయ సౌఖ్యంబునేమియు నందక పరసుఖమింతైనలేక చచ్చెద
నేమోయను భయముగలిగి మృత్యువునకు దండముబెట్టుచు యిదికపట
నాటకంబని తోచక యిట్టి దుస్తరమయి దుఃఖస్వరూపమైనట్టి
దియు నైన యీబ్రతుకే కోరుచు యీశరీరమును విడుచుటకు యిష్ట
పడక కష్టపడనేల యిట్లుండగనే కాలపరిమాణము పూర్తియై చనిపో
యెను. యీశరీరము మన్నునోలేక అగ్నిలోనైనను కలిసిపోయెను.
యీశరీరములో యుండియున్న జీవియెందుబోయెను. యిట్టిమర్మము
తెలిసినవారే మానవులు లేకుండిన దానవులట యిట్టిమర్మ మెరింగిన
వారే మనుజులు లేకుండిన దనుజులట యిట్టిజ్ఞానము వహించినవారే
నరులట లేకుండిన తరులట యిట్టిమాయనువర్జించి సాధించిన మహాను
భావులకు నిత్యసుఖమట నిత్యానందమట నిత్యమంగళమట యిట్టిబూట
కమును వర్జించలేక తిరిగెడి మూఢాత్ములకు నిత్యదుఃఖమట నిత్య
నరకమట నిత్యవ్యసనమట.

సత్యము. సత్యము. సత్యము.

గ్రంథపోషకులు

[illegible]

[illegible]

[illegible] గారు

[illegible] గారు

[illegible] గారు

[illegible]

[illegible] గారు

[illegible]

[illegible] గారు

[illegible] గారు

[illegible] గారు

[illegible] గారు

[illegible] గారు

[illegible]

[illegible] గారు

[illegible] గారు

[illegible]

[illegible]

[illegible] గారు

[illegible] గారు

[illegible]

[illegible]

[illegible] గారు

[illegible] గారు

[illegible]

తెల్లకూరు శేషాద్రి గారు

[illegible]

[illegible] రామిరెడ్డిగారు

[illegible]

[illegible] గారు

నెల్లూరు.

పాటూరు సుబ్బరామయ్యగారు

ఓం.

శ్రీ గురుభ్యో నమః

నారాయణార్య శతకము

సీ॥ శ్రీమీరమాస్గురు సేవింతు సేవింతు
భజియింతు పితరుల పాదములను
విఘ్నేశ్వరునిమది వినుతింతు వినుతింతు
శరణుజేసెదతల్లి శారదాంబ
వేదాంత పండితులాదికవులభక్తి
మాకులితరకముల మొక్కివాద
ప్రాసంబుయతిగణంబులపద మేనెరుంగను
తప్పులెంచెదమన్న ఒప్పులేదు

తే॥ కానదయయుంచి నామీద కరుణజూపి
పదమునకు నర్థభావంబె పారజూచి
తప్పులుండిన దిద్దుకో దైవమనుచు
ఆత్మసమ్మతి నారాయణార్యనిన్ను॥

సీ॥ జగతిలోపలనుండు జనసంఘమునకెల్ల
నరయవందనము బెట్టి యభినుతింతు
క్షితినలోపలనుండు స్త్రీపురుషులకెల్ల
సాష్టాంగములుజేసి సంతరింతు
మహిలోనగలయట్టి మనుజవరులకెల్ల
తగ ప్రణామంబులు తనియనిడుచు
తలపైనిజన్మించి వెలయు జీవులకెల్ల
వందనంబులుజేసి వేడినుతింతు
తే॥ అవనినినుడు జలఘటము లన్నినిండె
అటులపరమాత్ముడీ ఘటాలన్నినిండె
వేరులేదుజ్ఞానంబు విధువృమనగ
ఆత్మసమ్మ్రతి నారాయణార్య నిన్ను॥ 2
సీ॥ నినువేడినావయ్య నను గావరావయ్య
నీదాసుడను బ్రోవు నీకుశరణు
కడతేర్పరావయ్య కారుణ్యమీవయ్య
కాపాడవేమయ్య ఘనుడశరణు
నీదాసులను నేల నీకింతలాపేల
నాపాలవాలోక శ్రీధశరణు
ఆనందమునుగూర్చు అనలంబుచల్లార్చు
అచలంబుచేకూర్చు ఆర్యశరణు
తే॥ దుఃఖజాలంబులందోర్చు దొరవుశరణు
నిర్మలానందహృదయుండ నీకుశరణు
జగము సమముగ జూచునో స్వామిశరణు
ఆత్మసమ్మ్రతి నారాయణార్య నిన్ను॥ 3

సీ॥ నారాయణా నిన్ను నమ్మియుండినగదా
    దుఃఖస్వరూపంబు తొలగిపోవు
నారాయణా నిన్ను నమ్మియుండినగదా
    యెన్నడులేవట్టి యెఱుకగలుగు
నారాయణా నిన్ను నమ్మియుండినగదా
    దాసులహృదయంబు తాపమణగు
నారాయణా నిన్ను నమ్మియుండినగదా
    పాపపుణ్యములు వేఱు పరచగలుగు
తే॥ కాచిరక్షించ మీయట్టి ఘనుడు లేడు
పూనికడితిమఱుసారి పుట్టకుండ
పదవిదయచేయుమయ్యా మీపాదమాన
ఆత్మనమ్మితి నారాయణార్య నిన్ను॥ 4

సీ॥ నారాయణా నిన్ను నమ్మికొల్చెదనయ్య
    మనసు నేకముజేయు మార్గమేది
నారాయణా నిన్ను నమ్మికొల్చెదనయ్య
    దొంగలార్గురిబట్టి త్రోవయేది
నారాయణా నిన్ను నమ్మికొల్చెదనయ్య
    కర్మకాండముయొక్క క్రమముదేమి
నారాయణా నిన్ను నమ్మికొల్చెదనయ్య
    పుట్టుగిట్టులసంది గుట్టుదెల్పు
తే॥ హోమకర్మము గాని నా వెఱ్ఱిదైన
ధనధాన్యము మీద నే తగులుకొనకు
భార్యపిల్లలపై భ్రమ వ్యసనమనగ
ఆత్మనమ్మితి నారాయణార్య నిన్ను॥ 5

సీ॥ పెద్దలంచును నేను పెట్టినట్టులకాదు
నిలుకడగామది నిలుపవలయు
చల్లితిమని చేను చల్లినంతనెగాదు
కనిపెట్టికలగర్లు గట్టవలయు
తడిపినంతనెగాదు తగులుకాలమునదాని
తిన్నతిన్నగాకల్పు తీయవలయు
తీసినంతనెచేని త్రోసివేయగరాదు
కాచియుండినపొట్ట తరుకుతాను
తే॥ కొన్నితీసియుంపండిన వెనుకతాను
పేదవారికి భిక్షము పెట్టినట్లు
సాధుసేవ్యంబుయీతీరు సౌఖ్యమనగ
ఆత్మసమ్మతి నారాయణార్య నిన్ను॥
సీ॥ పరకాంతలను జూడ బహుసంభ్రమంబాయె
పెరసొమ్ములను పొందిబెల్లుటాయె
పోయెపోయెను మతి పొలిమేరదాటెను
మతిలేకయున్నాళ్ళు వెతలబడితి
సత్యంబుయొక్కడ సాధించగాలేక
అజ్ఞానతమనమునా అణిగియుండె
యిన్నాళ్ళినన్నటిబోధ యెన్న యెరుగనుస్వామి
పారిపోయెడిమతి బట్టుబడిరి
తే॥ యిట్టి యానందమును నేను యెన్నడెరుగ
మీరు చెప్పినయాజ్ఞను మిగిలినదుంద
నిఖిలమును జూపు గురువులు నీవయుండు
ఆత్మసమ్మతి నారాయణార్య నిన్ను॥

సీ॥ నీతివాక్యము నోట నిలిచిచెప్పనివాని
జన్మంబు జన్మమే జగతిలోన
భక్తిమార్గము లేక భాగ్యముండినవాని
జన్మంబు జన్మమే జగతిలోన
గాయత్రిమంత్రంబు ఘనత తెలియనివాని
జన్మంబు జన్మమే జగతిలోన
తల్లిదండ్రులమాట దాటెడివందుల
జన్మంబు జన్మమే జగతిలోన

తే॥ తెలియనటువంటివారికి తేటపడదు
దీనిభావమ్ము నెరిగి దివ్యవరులు
పరమపదవిని జెందంగ పాత్రులనగ
ఆత్మసమ్మితి నారాయణార్య వినుమ 8

సీ॥ నారాయణుని బోధ నమ్మియుండినచాలు
సామవేదము నీవు చదివినట్లు
నారాయణుని బోధ నమ్మియుండినచాలు
నిలయజుర్వేదంబు ఠంసినట్లు
నారాయణుని బోధ నమ్మియుండినచాలు
ఋడమిబుగ్వేదంబు చడివినట్లు
నారాయణుని బోధ నమ్మియుండినచాలు
సకలపూజతెరంగి సలిపినట్లు

తే॥ వాదమేల యధర్వణ వేదమిదియె
అనుచు పెద్దలు నీరీతి ననతియ్యా
నిశ్చయంబుగ మననును నిల్పలేక
ఆత్మసమ్మితి నారాయణార్య వినుమ॥ 9

సీ॥ అజ్ఞానియొకటియే నుజ్ఞానియొకటియే
అష్టమదముల భేద మంతె గాని
అజ్ఞానియొకటియే నుజ్ఞానియొకటియే
షడ్గుణంబులు లేక చనుసిపోవ
అజ్ఞానియొకటియే నుజ్ఞానియొకటియే
పంచేంద్రియంబులు భిన్నమైన
అజ్ఞానియొకటియే నుజ్ఞానియొకటియే
మానాభిమానముల్ మాయమైన

తే॥ జ్ఞాని అజ్ఞానియొకటియే జ్ఞాతవేరు
దేవము దాల్చ అజ్ఞాని వెతలనిడును
భాష నేర్చిన బాధలు బాయవనగ
ఆత్మవిస్మృతి నారాయణాఖ్యనిష్ణ 10

సీ॥ ప్రాణనాథునిమీద పంతగించినవారి
యమునిచేతులయందు నొత్తజెందు
ప్రాణనాథునిమాట పాటించనినట్టి
శారీరకష్టంబు కొలదిజరుగు
ప్రాణనాథునిబట్టి పలుమాటలాడిన
కొమ్మకాటున చిత్రగుప్తుడెరుగు
ప్రాణనాథునిమది పాలించకిలయని
మగువచేసిన మేలు మరటపోలు

తే॥ యువిదలందరు నుసుగూడి యొకరికొకరు
తెలిపికొనుచును కాంతలు దెప్పుకొనుడు
ప్రాణనాథుడె దైవంబు భామకనగ
ఆత్మవిస్మృతి నారాయణాఖ్యనిష్ణ॥ 11

సీ॥ కల్లులో బ్రాందీలు ద్రావి కోళ్ళను వండించి
భక్షించు బహుదొంగ భడవలకును
చిన్న పెద్దలమాట చెవిబెట్టకెల్లప్డు
చీట్లాటలాడిన చెనటులకును
వేసారకెల్లప్డు వేసాని కెక్కక
సారాయి త్రాగెడి వ్యసనములకు
ఆయాసమును లేక అలవాటు విడలేక
పరకాంతలను గోరు పాపులకును

తే॥ విడువబోదు దుఃఖంబు సిరి వెళ్ళుదు
పీరముఖమును వీక్షించు వారికెప్పుడు
దుఃఖశమనంబు చెప్పుడుం దోచు మనసుగ
ఆత్మవిస్మృతి నారాయణార్య నిన్ను॥ 12

సీ॥ ఇన్ని యుగంబులు నెట్టుగ గడిచెనో
కలియుగంబును నేను గాంచినాను
ప్రథమపాదమునందే భయముగల్గినాను
మంచిజన్మము నిచ్చి మంచి త్రోవ
కోరకున్నను గాని వైరంబు గల్గిన
దండుకోనుటకింట భయముగలుగు
వేగులేచిన దాది విధవిధ రీతి గాని
వేదకీర్తుల నాలోన వినగరాదు

తే॥ మంచివారికి మర్యాద మానుకొనెను
మాయమాటలు నిలయుండు మంచివారొ
కల్లలాడుచు కాలంబు గడపలేక
ఆత్మవిస్మృతి నారాయణార్య నిన్ను! 13

సీ॥ రామనామము నోటరానట్టి రంగమ్మ
చెంగమ్మ నెన్నికల్ చేయుచుండు
అచ్చమ్మ పిచ్చమ్మ ఆదెమ్మ మాటలు
అన్నమైనను లేక ఆడగలరు
పోలమ్మ రామమ్మ పొయ్యి కాడంజేరి
కొఱగానిమాట లూ కొట్టగలరు
కొంటమ్మ అవల కోటమ్మ యీవల
కనుసైగతో మాట కానగలరు
తే॥ మంచిసెబ్బరలే వట్టి మాటలెల్ల
లోభమే గాని యుండదు లాభమనగ
చూచిచూచియు యెన్నాళ్ళు సుఖములేక
ఆత్మవిస్మృతి నారాయణార్య నిన్ను॥ 14

సీ॥ కాంతంబుగానోట శంకరాయన్నను
నారాయణాయన్న నర్థమొకటె
కేశవాయనుపల్కు గేరిచెప్పినదాని
హరిహరి యనుమాట అర్థమొకటె
పరమాత్మ తేజంబు భావమందున నిల్పి
మననము నేకముజేయు మాన్యులకును
పల్కువేరగు గాని పరమార్థమొక్కటె
మతములెన్ని లసన్మతుల కెల్ల
తే॥ యెందుజూచిన చైతన్య మెరుకచేత
భేదమింతైన లేక యే బాధలేక
వెలయుచున్నారల మది వెతలమాని
ఆత్మవిస్మృతి నారాయణార్య నిన్ను॥ 15

సీ॥ [illegible] నిండియుండిన చాలు
[illegible]
[illegible] నిండియుండిన చాలు
[illegible]
[illegible] నిండియుండిన చాలు
[illegible]
[illegible] నిండియుండిన చాలు
[illegible]

తే॥ [illegible]
[illegible]
[illegible]
[illegible] ॥ 16

సీ॥ [illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]

తే॥ [illegible]
[illegible]
[illegible]
[illegible] 17

సీ॥ అరయంగసంసార మగ్నిచందముగదా
గురుబోధవిన్నట్టి గుణాల చెప్పుదు
పరకాంతలనుజూచి భయముగల్గునుగదా
గురుబోధవిన్నట్టి గుణముల చెప్పుదు
జీవహింసయుచేయ చేతులాడవుగదా
గురుబోధవిన్నట్టి గుణాల చెప్పుదు
పెద్దలసేవయే భాగ్యగోరుదురుగా
గురుబోధవిన్నట్టి గుణాలు చెప్పుదు।
తే॥ గురువ్రబోధలువిన్నట్టి గుణాలునెల్ల
నిట్టిగుణాములనీయందు నిలుపవలయు
సద్గుణంబులులేక దుస్సాధ్యమనగ
ఆత్మసమ్మతి నారాయణార్యనిన్ను 18

సీ॥ రామనామమునోట రాబల్కుటెల్లను
నిలకడగామది నిలుచుకొరకే
జపమాలమంత్రంబు చెప్పిగోరుటనెల్ల
నిలకడగామది నిలుచుకొరక
శివరాత్రిపండుగల్ చేయుచుండుటనెల్ల
నిలకడగామది నిలుచుకొరకె
దానధర్మంబులు తగజేయుటెల్లను
నిలకడగామది నిలుచుకొరకె
తే॥ కోర్కెలోనుండుమనసుకు కొమ్మకొదువె
కోర్కెలేనట్టిమనసుకు కొదువలేదు
కొదువలేనట్టిపదవిని గోరనాడె
ఆత్మసమ్మతి నారాయణార్యనిన్ను 19

సీ॥ నారాయణా యంచు నో[illegible] కాదు
[illegible]సదేంద్రియముల [illegible] కాల్పఁగలుగు
నారాయణా యంచు నాలుక[illegible]నఁ గాదు
ఘోరినేంద్రి[illegible]వేష్ట కష్టములయు
నారాయణా యన్న నాన[illegible]మునఁ గాదు
శ[illegible]ంగాసముగా [illegible]కలుగు
నారాయణా యన్న పారాయణము గాదు
త్వ[illegible]ప్రియముగాఁ జెప్పి తీ[illegible]వలయు
తే॥ గొప్ప[illegible] నలుపాడి[illegible] నరుల నొరుగఁబోవు
[illegible]యాలై బ్రహ్మాండ[illegible]ంచును భావమెంచు
యి[illegible]గొనసమనస్ఫూర్తిగా [illegible]గ
ఆత్మసమ్మతి నారాయణాఖ్య నిన్ను 20

సీ॥ నారాయణా నిన్ను నమ్మినందుకు నేను
నష్టి[illegible]పని[illegible] న్యాయమయ్యె
ద్వైతంబు నీవంచు జనసన్నిధాని
నిటుజేయు నాయందు నేమి తప్పు
తలిదండ్రి నీవంచు తమపాపములనమ్మ
తనయుని నిటు[illegible] తప్పదేమి
తనయుని యందున్న తప్పులు [illegible]కింప
తండ్రికి చెల్లునా దయ లోప
తే॥ తనయు నెంతసేనైన తప్పులున్న
తక్షణంబున శిక్షించ తండ్రి కగును
నీవు విచిన విడలేను నిన్ను నేను
ఆత్మసమ్మతి నారాయణాఖ్య నిన్ను 21

సీ॥ లేలేదు లేవయ్య లేదుండెపోవయ్య
యీరీతియగుసంగ మెఱుగలేను
చెష్టవాటసుకుండె చెప్పిపోవగరాదు
చెప్పిపోయిన నేమి చేయువాడ
తండ్రికిపదుగురు తనయులుండినగాని
యెచ్చుతగ్గులుమది నెంచబోడు
అందరేమేలనువాడు నన్నుట్లిటువంటి
మాయందువిడువకు మనుతగల్గు

తే॥ మరువలేనయ్య నీరూపు మానసంబు
కరుణజూడుము మాయందు కనికరమ్ము
నీదునామంబు పానంబు నిత్యమనుచు
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 22

సీ॥ అష్టమదంబులు అంటియుండినగదా
నను గావమని నిన్ను నమ్మగలిగె
షడ్గుణంబులు నన్ను సంహరించుండగగదా
నను గావమని నిన్ను నమ్మగలిగె
మూడేషణలు నన్ను ముంచుచుండగగదా
నను గావమని నిన్ను నమ్మగలిగె
పంచేంద్రియంబులు చంచలించగగదా
నను గావమని నిన్ను నమ్మగలిగె

తే॥ వినినదుమను నేడెక్కి యనుగుచుండి
యెటులచూచిన దుఃఖంబు యెక్కువాయె
చేదుకోవయ్య నీచెంత చేరియుందు
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 23

సీ॥ పద్మాసనంబులు లేని సాధనంబుల పొందు
చవిలేదు కాబట్టి చనరయ్యుటకు
మహావాక్యములు లేని ముక్తిపేరిటి పొందు
చవిలేదు కాబట్టి చనరయ్యుటకు
అష్టపదంబులు అంటనిసిరి పొందు
చవిలేదు కాబట్టి చనరయ్యుటకు
వాదశేషము లేక వట్టి పుస్తకసిరి దాపు
చవిలేదు కాబట్టి చనరయ్యుటకు
తే॥ ఆనయగంబియై పానకం బనిపించినాను
పాలమీగడనునా పేక్ష సలిగభోయు
ఏమొంచి మాపగపాలాపే యొక్కయనగ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను 24

సీ॥ చూపిన బ్రహ్మంబు చూడంగవలెగాని
వేరుమార్గులు చూడ వెర్రితనము
నడిపితే గురువెంట నడువంగవలెగాని
వేరుబాటలనడ్డ వెర్రితనము
ఆడినసత్యంబు లాడంగవలెగాని
వేరుమాటలునాడ వెర్రితనము
పాడినతత్వంబు పాడంగవలెగాని
వేరుపాటలపాడ వెర్రితనము
తే॥ వినగవలెనన్న సద్బోధ వినగవలయు
చనగవలెనన్న చక్కగా చనగవలయు
నమ్మవలెనన్న గురుమాట నమ్మమనగ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను 25

సీ॥ పరకాంతగనినంత భ్రమపిచూచెడిమది
గురుపాదములనమ్మి కుదురఁబోదు
సత్యంబుచెప్పను సంకోచపడుమది
గురుపాదములనమ్మి కుదురఁబోదు
అన్నదమ్ములటంచు ఆపేక్షపడుమది
గురుపాదములనమ్మి కుదురఁబోదు
పరులనుదూషించు పనికిపూనెడుమది
గురుపాదములనమ్మి కుదురఁబోదు

తే॥ జీవరాశినిసమముగా భావమెంచు
మనముతప్పక బ్రహ్మంబు మార్గమదియు
యితరమార్గంబులన్నియు దెటొక్కపనగ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను 20

సీ॥ సతిగమల్ పాడుచు సంచలించెడిమది
నిశ్చలంబుగ దేవు నెరుగబోదు
యిరుగుపొరుగులపోరు వినిసంభ్రమపడుమది
నిశ్చలంబుగ దేవు నెరుగబోదు
తనకుమించినపనికి త్యాగపడునామది
నిశ్చలంబుగ దేవు నెరుగబోదు
కష్టమొచ్చినవేళ కలకచెందెడిమది
నిశ్చలంబుగ దేవు నెరుగబోదు

తే॥ నిష్టగలిగియునీయందు నిలుపుమనసు
యిట్టివిషయంబులన్నియు విడిచిపెట్టి
యేకదృష్టినిమనసుకు యెరుగజేయు
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను

సీ॥ స్థూలదేహంబునిం జూడంగ లేదాయె
సూక్ష్మదేహంబునిన్ను జూడలేదు
కారణదేహంబు కానంగ లేదాయె
జాగ్రదవస్థను చాటలేదు
స్వప్నంబునీ పేరు వచియింపలేదాయె
ఆమసుషుప్తిను సుషుప్తి తగలబోదు
యింకెన్ని మీరూపు లెంచగ వేమయ్యా
యేలాగు వెతికితే నెరుకపడును

తే॥ యిన్ని లేనట్టిమార్గంబు యేదోయదియె
తన్ను యెరుగతురీయంపు తత్వమనుచు
నాకు చెప్పంగ మీపై మనంబునుంచి
ఆత్మసమ్మృతినారాయ ణార్యనిన్ను 28

సీ॥ గ్రంథంబులన్నియు కలయచూచినగాని
గురువుచూపినబాట గురుతుగాదె
వేదంబులన్నియు వెతికిజూచినగాని
గురువుజూపినబాట గురుతుగాదు
సకలశాస్త్రంబులు చదివిచూచినగాని
గురువుచెప్పినబాట గురుతుగాదె
గాయత్రిమంత్రంబు ఘనభావమునుజూడ
గురువుజూపినబాట గురుతుగాదె

తే॥ మనసులోనుండు మర్మంబు మానలేక
వెదకిసాధించ నేమియు వేరులేదు
వేదచలనంబులన్నియు వెతలటన్న
ఆత్మసమ్మృతినారాయ ణార్యనిన్ను 29

సీ॥ తిథివారనక్షత్ర తెరదీసివేయగా
సమరసభావంబు సరళిగాదె
గొప్పకొద్దుల నాడి గోడడ్డులేకున్న
సమరసభావంబు సరళిగాదె
తూర్పుపడమరయన్ మార్పులులేకున్న
సమరసభావంబు సరళిగాదె
మానాభిమానమన్ మడుగడ్డులేకున్న
సమరసభావంబు సరళిగాదె
తే॥ యివియెమాటకు హేతువై వెలయుచుండు
జరుగవలెనయ్యాయివి లేని స్థానమునకు
విడుబోకనన్నఘనమంచు యెఱుగజేయ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను 30

సీ॥ భార్యపిల్లలమీద భ్రమలియుండునకొంత
సొమ్ములులేవంచు సొలయుకొంత
భూములులేవంచు పొరపాటుసనుకొంత
గొడ్డుగోదలచింత గొడవకొంత
యిండ్లులేవనికొంత యైశ్వర్యంబుమరికొంత
ధనములేదనికొంత ఘనముకొంత
గురువుదొరకకకొంత గురివిల్వకనుకొంత
చిత్రంబులనుకొంత చిక్కుకొంత
తే॥ కొంతకొంతంచునిదిజీవ కొల్లబెట్టి
మననుయీరీతిచెప్పుచు మాపుగడపు
పగలుయీరీతి జెప్పియు పాడుచేయు
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను 31

సీ॥ గురువుచెప్పినబోధ గురినిల్పిచూడరా
దేహమే తానను దిగులుఁదొలగు
గురువుచెప్పినబోధ గురినిల్పిచూడరా
సంసారచింతలు సమసిపోవు
గురువుచెప్పినబోధ గురినిల్పిచూడరా
నేనుజీవుండను నెట్టివిడును
గురువుచెప్పినబోధ గురినిల్పిచూడరా
బ్రహ్మంబునేనను భక్తిగుదురు

తే॥ గతభవంబునజేసిన కర్మవలన
గుణములన్నియునరిగాను కూటమగును
కౌరవగుణములుఁగురియందు కుదురవనగ
ఆత్మనమ్మితినారాయణ నార్యనిన్ను 32

కనకంపుగట్టయిన ఘనరాతిచట్టయిన
గుడ్డివానికి భేద గుణములేదు
రంకునామంబొండె రామనామంబొండె
శబ్దంబు చెవిటికి సమముగాదె
పాలుగ్రోలెనునొండె పాషాణమొక్కటె
భేదమెరుగనియట్టి పిన్నలకును
భాగ్యంబునొండెయ భాగ్యంబునొక్కటె
మానసభ్రమగల మానవునకు

తే॥ యంత్రితుంబులు మసలను యింతపేయు
మనసుమాలినయువిరుల్లో మనసుపక్షులు.
ముఖ్యమగుదానివిదుకుము ముందుయనగ
ఆత్మనమ్మితినారాయణ నార్యనిన్ను 33

సీ॥ పీగుగ పైబడి పేరాస నేడ్వంగ
  యెల్లిపోయినజీవి కేమియెరుక
యేడ్చియేడ్చియుగొంతు యెండిపోవుటేగాని
  యెల్లిపోయినజీవి కేమియెరుక
క్రిందమీదనుపొర్లి గిజగిజలాడిన
  యెల్లిపోయినజీవి కేమియెరుక
వకరికిమన మేడ్వ వైనంబుదెలియక
  మనకు నేడ్చెడివారు మహినిగలరు

తే॥ జన్మలో నెల్లమానవ జన్మమేలు
యనుటసత్యమనుమాట మనను కెక్క
యెట్టిమనుజుడుయెక్కడో యెరుగుకొరకు
ఆత్మనవిమ్మతి నారాయ ణార్యనిన్ను 34

సీ॥ ఒరులనునిందించ యొప్పుకొందురుగాని
  తన్నుతానిందించి తరచలేరు
వేరుమాపులుజూచి వెతలుకొందుటేగాని
  తనచూపుతాజూచి తరచలేరు
యితరులమాటలు యెగతాళిజేసేరు
  తనమాటతప్పులు తరచబోరు
యింకొకరిపడత లెంచబోదురుగాని
  తనపడతలోతప్పు తరచబోరు

తే॥ పుట్టినప్పుడేయాబుద్ధి పట్టుబడియే
బ్రహ్మవానివవారిలు దుర్భరములైన
సుఖముగలిగించుగురుడవని చూడుమనగ
ఆత్మనవిమ్మతి నారాయ ణార్యనిన్ను 35

సీ॥ అలసటేమియులేదు అరకదున్నగనాకు
నీయందుమనసును నిలుపలేను
కలకాలమైనను కల్పుతీయుదుగాని
నీయందుమనసును నిలుపలేను
కొడవలిచేబట్టి కోతకోయుదుగాని
నీయందుమనసును నిలుపలేను
వళ్లునొప్పులులేక వడ్లుగంజైనగాని
నీయందుమనస్సును నిలుపలేను

తే॥ ఆశమోసముయొగ్గ దన్నటులగాను
అన్యమాటలుసత్యంబు అంటనట్లు
నీదురూపంబునితరము నెరుగవనగ
ఆత్మసమ్మతినారాయ ణార్యనిమ్ము ౩౬

సీ॥ యీనకొండఅంకమ్మ యీదూ* పోలమ్మ
ముందరిపొట్టెమ్మ ముంగరమ్మ
కనకదుర్గాంబమ్మ గట్టుకొండాలమ్మ
గంగమ్మకాకమ్మ గంపలమ్మ
చెంచుకాటేరమ్మ చెలగికల్గోలమ్మ
నరయపిట్టాలమ్మ నాగలమ్మ
మహాలక్ష్మిమహామ్మాయి మారమ్మచౌడమ్మ
పిల్లలకాటేరి పిక్కలమ్మ

తే॥ యిట్టిదేవతలెల్లను యిలనుజేర
చిక్కినానయ్యచిక్కిన చిలుకరీతి
దిక్కుదెలియకదైవాల దేవుడనుచు
ఆత్మసమ్మతినారాయ ణార్యనిన్ను ౩౭

సీ॥ గురుబోధయైనగాను కుక్కలు గుఱువులుగావు
యొండసోకినతోడ వెనుకనెఱుగ
గురుసేవయైనగాను గుణముంచవలె జీవ
తిరిపెగాండ్లను గాదు తిట్టికొట్ట
గురుభక్తియైనగాను గుండెలదురును జీవ
పల్లి చీమలగాదు పరిపించంప
గురుపూజయైనగాను గొప్పకష్టము జీవ
కోడిపెట్టలగాదు గొంగుగోయ
తే॥ యెందుకుర జీవ యికనైన యెఱుకగలిగి
నడువవలెనయ్య హింసయే నరకమనుచు
శాస్త్రపద్ధతి చెవులకు చాటుచుండ
ఆత్మసమ్మతి సా... ...నా॥ ౭

సీ॥ కామమా నీకింత కఠి... ...బేల
దానులకడనుండ ధర్మమగునె
మోహమా నీవెట్టి మూర్ఖంబు నిలబోవు
పెద్దలయొద్దనుండ బుద్ధియటవె
క్రోధలోభములార కోరి వేడెద మిమ్ము
భక్తులయొద్దనుండ భావ్యమగునె
మదమత్సరములార మనవరే మీపనుల్
సాధులయొద్దనుండ సరసమటవె
తే॥ చాలు చాలును మీతోడ సఖ్యమనుచు
గమనమందున్న సజ్జనులజూచి
గానిదలింపు దారినీ వనుచుకోరి
ఆత్మసమ్మతి సాధ్యాయ నాయనమ్మ॥ ౮

సీ॥ నీళ్లలోపలచేప నీగుకదకినయట్లు
వదులకజేల నిదేవు నాక్రమనస
వస్త్రచేతనమున్నడ వరువనేలికియేల
కరగిపెట్టిన [illegible] గాదమనస
స్వల్పగుణములవిడక నిల్వలేకనుయాశ
పరములదలియంగలేవు పందమనస
శిష్టగుణములనీవు చెందివేయంగలేక
తిరుగులాడక్లేవ[illegible] తిక్కమనస

తే॥ జలముగానక [illegible]జల చెరగుతెల్ల
తిరిగి తిరిగియు నదుకొన్ని విగులుచెంది
కాలమంతయు గనలేక గడపెదనగ
ఆత్మనమ్మితి నారాయణ జ్ఞాననిధి॥

త[illegible]యుక్త్యౌవుచిప్ప భ్రమముకరుంటకుజూడ
వెండియంచును భ్రమయ వెండియగునె
రొండగాయుముఖమండ రొండమావులజూచి
నీరుగాభావించ నీరవగునె
సౌభాగ్యమున్నట్లు స్వప్నంబులోగన్న
నిదురలేచినతోడ నిజముయగునె
దారిలోపడియున్న త్రాడుత్రొక్కియుసర్ప
విషమెక్కెనని చెప్పి వెరువనిజమె

తే॥ భ్రమయలేకున్న కలదంతయు తెలియగలిగ
భ్రమయు బయలందు మున్ముందు ప్రభవమొందె
భ్రమయులేకున్న బయలకు బయలెయగుగ
ఆత్మనమ్మితి నారాయణ [illegible]

సీ॥ తల్లిదండ్రులచేత తనువుద్భవించెనో
తలచరాతలిదండ్రి దైవమనుచు
తలిదండ్రిలేకున్న తానునలేడాయె
తెలియరామర్మంబు తేటపడఁగ
తలిదండ్రు లెందుకో తనయు లెందుకొ చూడ
నొండుకేయేర్పాటు యెరుగరాదు
యెందుకు సుఖదుఃఖ మెందుకు జన్మంబు
అన్న సంశయముగదా అపుడేయు

తే॥ యిట్టి సందేహమంతయు విడచిపెట్టి
ఘట్టిధైర్యంబు మనసందు గదియబట్టి
గురువు దరిజేర మోక్షంబు దొరుకుననగ
ఆత్మవిస్మృతి నారాయ ణార్యనిన్ను॥ 42

సీ॥ కల్లుత్రాగెడి దుష్ట కర్మంబు కర్మంబు
గడచునా యమలోక గతులుగాక
పారాయిపూరించు చపలుండు చపలుండు
పోవునా యమలోక పురముదాటి
పరస్త్రీలగోరెడు పాపుండు పాపుండు
కదలునా యమలోక గమెడిదాటి
నాపాటిలేరబడి నరపశ్వ నరపశ్వ
నడచునా యమలోక నరకమిడచి

తే॥ దుఃఖమీవాళ్లు యమలోక దూతలయ్యా
వీటివిడిపింపు రీలను వెతుకరయ్యా
వీటివిడిపింప యముడికి వెతుకవనగ
ఆత్మవిస్మృతి నారాయ ణార్యనిన్ను 43

సీ॥ గురువుల నిందించు కుటిలుఁడు కెఱుకరయె
పరమగూఢంబైన పరమపదవి
పెద్దలనిందించు పందుల కెఱుకరయె
పరమాత్మయనునట్టి భావమెఱుగ
యతులను నిందించు యోగులకు యెఱుకరయె
పరబ్రహ్మమనునట్టి పరమబయలు
వేదదూషణజేయు వెధవల కెఱుకరయె
సాధుల ఆనంద సౌఖ్యపదవి
తే॥ తారతమ్యంబు దెలియని తామసులకు
యముడు వలవేసి యున్నాడు యెఱుగరయ్యా
నమ్మ నామాట న్యాయంబు ననుచు దెల్ప
ఆత్మసమ్మతి నారాయ ణార్యనిమ్న 44
సీ॥ కొవ్వుబట్టినవారి కొరతవేయు యముండు
నారాయణాయంచు నడువరాదె
దుర్మార్గనరులను దుండించుచు యముండు
నారాయణాయంచు నడువరాదె
కోపంబుగలవారి కోదండమేయించు
నారాయణాయంచు నడువరాదె
జారచోరులబట్టి చేరంపములగోయు
నారాయణాయంచు నడువరాదె
వేదశాస్త్రంబు లీరీతి విశదపరుప
పులులసమమంచు గుణముల పోల్చలేక
దిక్కు దెలియక నీవినా దిక్కటంచు
ఆత్మసమ్మతి నారాయ ణార్యనిమ్న॥ 45

సీ॥ శమన కింకరులతో సంసారమునుజేయ
మరగి మరచితిమయ్యో మదినిభక్తి
ఆలుపిల్లలువారె అన్నతమ్ములువారె
అక్కచెల్లెలువారె అంతుదెలియ
బావమరుదులువారె బంధువర్గమువారె
అత్తమామలువారె అంతుదెలియ
పినతండ్రియెవరయ్యా పెత్తండ్రి యెవరయ్యా
ప్రాణస్నేహితులెవరొ పారజూడు
తే॥ మంచిజ్ఞానంబుగలయట్టి మనుజులైన
పాడుజేసియు యమపురము బంపగలరు
వేరలేరయ్యా కింకరులు వెతుకుమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 46

సీ॥ భార్యపిల్లలుయెట్లు బ్రతుకుదురనియొడి
చింతమాత్రమెగీత చెరుపబోరు
యిగ్గొ పాదుగు అజాచి యేచ్చుచుండుటెగాని
తలవ్రాత తుడువను తరమె మనకు
కష్టమొచ్చినవేళ కడుదుఃఖపడునేల
ముందుపెట్టినకష్ట మెందుబోవు
యింతలేమిడినేను యెట్లొప్పెదనుయన్న
పెట్టుకున్నను పృథ్వి పుట్టబోదు
తే॥ యిప్పుడనుకున్న కార్యంబు యేమికద్దు
యెద్దివచ్చిన సమముగా నెంచవలయు
యిప్పుడైనను సుగుణంబు యెరుగుమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 47

సీ॥ యముడుబెట్టెడిబాధ యెట్లోర్చెదవునీవు
ఆలుపిల్లలునీకు అడ్డపడరు
యముడుబెట్టెడిబాధ యెట్లోర్చెదవునీవు
తప్పించబోరన్న తమ్ములెవరు
యముడుబెట్టెడిబాధ యెట్లోర్చెదవునీవు
ప్రాణసన్నిహితులడ్డ పడగబోరు
యముడుబెట్టెడిబాధ యెట్లోర్చెదవునీవు
తప్పించరారయ్య తల్లిదండ్రి
తే॥ యొకరిమీదను యాపేక్ష యొకరికేల
కర్మశేషంబు యీతీరు గలిగెగాని
నీవు నిజమని నమ్మకు నిక్కమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥

సీ॥ కోటికిపడిగెత్తి గొప్పబొందినగాని
మనసుతృప్తినిజెంది మానుకొనదు
వేదంబులునునాల్గు సాధించినను గాని
మనసుతృప్తినిజెంది మానుకొనదు
భూపతియైబుట్టి భూమునేలినగాని
మనసుతృప్తినిజెంది మానుకొనదు
గొప్పగాబంగారు కొండలు దొరకినా
మనసు తృప్తినిజెంది మానుకొనదు
తే॥ మనసునకుచాలు భాగ్యంబు మహినిలేదు
పరమ ఆనందమును.కూర్చు భాగ్యగురువు
దరినిజేరిన మనసుకు తనివియనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 48

సీ॥ అన్నవస్త్రముగల్గ అణగియుండదెమది
          మురుగుగొలుసులటంచు ముచ్చటించు
మురుగుగొలుసులుగల్గ మోహంబువిడబోదు
          రాళ్లకమ్మలుతుద్క రవలగోరు
కంటెకాసులుగోరు ఘనపతకముల్ గోరు
          చంద్రహారములాది చాలగోరు
శక్తిలేకనుపురుషమి చనిపోవునేగాని
          మరణంబులేకుండ మానగోరు
తే॥ అహహచిత్రంబుయిదియెన్న నలవియగునె
రాజ్యమంతయురాగోరు రాకయున్న
తెలియరానట్టిదుఃఖంబు తీరదనగ
ఆత్మవిస్మృతినారాయ ణార్యనిన్ను 54

సీ॥ ద్రవ్యంబు లేదంచు తత్తరపడబోకు
          ధనమదాంధముగల్గు తాళుమనస
సొమ్ములు లేవంచు సొలయనేలమనీవు
          యెప్పుడు జూచిన భయము బెరుగుమనస
పిల్లలులేరంచు పేరాసనీకేల
          మనము బుట్టగనేమి మంచిగలిగె
యశము లేదంచును అతిచింతనీకేల
          మనుజుల మెచ్చుకోల్ మనకునేల
తే॥ యిన్నిరూపంబులెత్తియు యిలనుమాయ
యొక్కనియ్యాడు అచలంబు యెరుగనీదు
తొలగి వదుకర సౌఖ్యంబు దొరకుననగ
ఆత్మవిస్మృతి నారాయ ణార్యనిన్ను॥ 5

సీ॥ లిఖితమయ్యెడిదియుండు లేములొచ్చెడువేళ
అనుభవించక తీరదయ్యా మనకు
సుఖదుఃఖములు రెండు జొరబారు వేళలో
అనుభవించక తీర దయ్యా మనకు
లాభనష్టంబులు లభ్యమయ్యెడి వేళ
అనుభవించక తీర దయ్యా మనకు
గౌరవంబపకీర్తి ఘటియించు వేళలో
అనుభవించక తీర దయ్యా మనకు

తే॥ దైవము విధించునీ రెండు తప్పబోవు
ఒక్కతీరున కాలంబు నుండుటరుదు
ఎపుడు విడదయ్యా కర్మంబు లెవరికనిన
ఆత్మసమ్మతి నారాయణార్యనిన్ను ౫౩

సీ॥ నొసట వ్రాసిన వ్రాలు నొక తీరు గానుండ
కోంవభాగ్యంబు కూడగలదె
ముంపటికర్మంబు మూలమిప్పుడు రాగ
భగవంతుదిట్టిన ఫలముగలదె
అర్యులాడెడిమాట అపహాస్యమును జేయు
పాపరాశికిమంచి బ్రతుకుగలదె
పరమాత్ముడే పాటి పక్షపాతియు గాడు
నీవిచ్చినంతయే నీకునిచ్చు

తే॥ పంచభూతంబులకు పైన బరగువాడు
యింద్రియంబుల చేష్టల నెరుగువాడు
రాత్రిపగలును లేని రారాజనంగ
ఆత్మసమ్మతి నారాయణార్యనిన్ను ౫౪

సీ॥ మట్టిగుంటను బెట్టి మన్నుగప్పెడిమేను
సబ్బుబిళ్ళలతోటి స్నానమేల
కుక్కలు భక్షించు టక్కుబొమ్మకు నేల
పట్టంచు ధోవతల్ పరుపుదిండ్లు
కట్టెపుల్లలు పేర్చి కాల్చివేసెడిమాయ
ఘటముకేలను కీర్తి గౌరవములు
నెత్తురు మాంసంబు నిండు బొమ్మకు నేల
బంగారు నగలను బాగుబెట్ట
తే॥ యేహ్యమనుచును మర్మంబు నెరుగబోరు
తెలియలేరయ్య మాయను తొలుగలేరు
యిట్టిబూటక మెరుగుట యెవరొయనగ
ఆత్మసమ్మ్రతి నారాయ ణార్యనిన్ను 50

సీ॥ తలిదండ్రులకు వెల్లి దహనకర్మలుచేయు
తనయునికేమైన దడుపుగలదె
తనయాదువారంత తనయెదుట మృతినొంద
మనగతియేమంచు కనగలేరె
పక్కలోనున్నట్టి బాలుండుచనిపోవ
జననికేమైన జంకుగలదె
పోయెపోయెనటంచు పొర్లాడుటగుగాని
యేమిచిత్రమటంచు నెరుగబోరు
తే॥ యిట్టికపటంబు గల్పించు యీశుడెవడొ
కపటసూత్రంబు నెంగెడి ఘనుడెవండొ
సర్వమయుడవునీవె సర్వంబుసనుచు
ఆత్మసమ్మ్రతి నారాయ ణార్యనిన్ను॥ 51

సీ॥ తనువు మాంసమౌను తన్వి యౌవ్వనోయంచు
తర్కించుచుండుటే తారకంబు
రూపంబు లేదంచు రూఢి తెలిసి వెన్క
సాధించపూనుటే సాంఖ్యమగును
చెల్నమేమియులేక చెదరకుండగ నిల్వ
అమనస్క యనగాను అదియెనుముక్తి
అదియె జీవన్ముక్తి అదియె పరిపూర్ణంబు
అదియెబ్రహ్మైక్యంబు అనుట బుధులు
తే॥ ఇట్టి పరిపూర్ణ మహిమను ఎరుగు నరులు
జన్మ జన్మంబులకుగాని జరుగబోరు
నిక్కమనగను ఈబాట చిక్కుకొరకు
ఆత్మసమ్మతి నారాయణార్యసిన్న॥ 80

సీ॥ ముద్రలోపల బయల్ ముందుగన్పడుగాని
సర్వంబు బయలంచు చాలబోదు
ముద్రటంచును మనము మురియుచుండుటెగాని
ఎగుడు బెద్దుకు గంత ఎత్తురీతి
వేరువస్తువుజూపు పెట్టిముద్రలు నేల
తనుతాను జూచుటే తగినముద్ర
తప భార్యనిడవాడి తగినట్టి పనియంచు
విటకత్తె పొందుకై వెతకినట్లు
తే॥ సుఖము లేకున్న గొప్పకు సుఖమటంచు
ఏడ్చుచున్నారు నిజమును ఎరుగలేక
బయలు కన్యంబునంతయు బాధయనగ
ఆత్మసమ్మతి నారాయణార్యవిన్న 81

సీ॥ కోపంబుయనియడి ఘోరమృగముజంపి
గడ్డంబు బెంచిన ఘనుడవీవె
కామక్రోధంబనెడి కాటు పులులనుజంపి
కాషాయమునుగట్టి ఘనుడవీవె
మదమత్సరములను మదపుటేన్గుజంపి
రుద్రాక్షదాల్చిన రుద్రుడీవె
మోహ లోభములను మొనగాండ్ర జతజంపి
విభూతి పూసిన వీరుడీవె
తే॥ పెంచవలెనన్న గడ్డంబు బెంచవచ్చు
పూయవలెనన్న భూతిని పూయవచ్చు
నిలుపలేరయ్య గుణములు నిక్కమనగ
ఆత్మనమ్మిరి నారాయణార్యనిన్ను॥ 56

సీ॥ యింద్రియంబులమత్తు హీనపరచియొకడా
వేమనార్యులుభువి వెలయగలిగె
యింద్రియంబులమత్తు హీనపరచియొకడా
బ్రహ్మంబు సిద్ధయ్య బడసెకీర్తి
యింద్రియంబులమత్తు హీనపరచియొకడా
తరిగొండ వెంగమ్మ పరముజేరె
యింద్రియంబులమత్తు హీనపరచియొకడా
మస్తాను హాజరత్తు మహినివెలసె
తే॥ రామదాసుడును కబీరు రమణమీర
జరుపుచున్నారు మహిమలు జగతియందు
గాన వైరాగ్యనిలయుండు గాంచుమనగ
ఆత్మనమ్మిరి నారాయణార్యనిన్ను॥ 57

సీ॥ మొంగలిపువ్వునుదెచ్చి మెంప్పి చేతికినివ్వ
పెట్టవలసినచోట పెట్టబోడు
పిల్లికూనను దెచ్చి ప్రియముతో బెంచిన
పాలకుండనుదోరియు పంతమిడదు
ఉండ కుండగబోదు ఉల్లిగడ్డకు కంపు
పన్నీరు పూసిన బయలుపడును
లోకవాసనయనెడి లోభంబుచేనరుడు
పరమ ఆనందంబు పాడుజేయు

తే॥ ఉల్లికంపుకు పన్నీరు నోర్చనట్లు
చల్లపాత్రను నిలదోరియు పిల్లియట్లు
చలనమువకోడి అచలంబు తొలగునవగ
ఆత్మసమ్మతి నారాయ ణార్యవిన్న॥ 58

సీ॥ యేమిరా యీనటన యెంచి చూడగ స్ఫటన
ఉత్తమాటలుగావు ఉన్నదింతె
సిరిసంపదలు గగ్గి చెలగుచుండెడివేళ
బంధులే యూరూర పారజాడు
కలిమిభాగ్యముతగ్గి కష్టంబులోనున్న
యున్నట్టి బంధువుల్ ఉత్తదాయె
చేతుల కష్టంబు చేయుచుండినవాళ్ళు
సత్తిమతుల్ సీకింపు జరుగగలరు

తే॥ శక్తి లేకను కష్టంబు సైపలేక
యూతకఱ్ఱయు చేబట్టి యూగువాడు
పలుకవివ్వరు నోరెత్తి పాపమనగ
ఆత్మసమ్మతి నారాయ ణార్యవిన్న॥ 59

సీ॥ అరయ షణ్ముద్రలు నైదు అంటిచూడకయున్న
ముక్తి లేదనియొకడు మురియుచుండు
శాంభవి షణ్ముక్తి సారమెరిగిన జాలు
పనిలేని పాట్లని పలుకునొకడు
ఖేచరి భూచరీ క్రియసాధకంబని
పట్టువిడువకుమంచు పలుకునొకడు
మధ్యలక్ష్యముచాల మంచిదయని చెప్పి
వాదుచుందురు మనుజ వరులుచాల
తే॥ వీటివల్లను బ్రహ్మంబు విదితమగునె
పంచముద్రల పట్టించు పరమముద్ర
ఎరుగవలెనన్న మీరయ యొదనునుంచి
ఆత్మనమ్మతి నారాయణార్యనిమ్న 82

సీ॥ అతిథి వాకిటజేర్చి అరచి భిక్షము వేడ
ఆదరించుటగాదె అచల పదవి
కొట్టితిట్టియు తన్ను కోపించువారిని
ఆదరించుటగాదె అచలపదవి
తన శత్రువులనెల్ల తనకు మిత్రులటంచు
ఆదరించుటగాదె అచలపదవి
నొప్పించ కొరులను నొవ్వకుండగ తాను
ఆదరించుటగాదె అచలపదవి
తే॥ ఇట్టి సద్గురు దరిజేర యిడును కర్మ
అట్టిగురువులు దొరకుట యరుదవంగ
నీకు అన్యము నితరుల నెఱుగలేక
ఆత్మనమ్మతి నారాయణార్యనిమ్న॥ 83

సీ॥ సద్గురుదరిజేర సమసిపోవునుకర్మ
గాలిచే మేఘంబు కరగినట్లు
సద్గురు దరిజేర సమసిపోవునుకర్మ
పులినిజూచిన జింక పోవురీతి
సద్గురు దరిజేర సమసిపోవునుకర్మ
చీమగుంపునుఱెల్లు చిమ్మినట్లు
సద్గురు దరిజేర సమసిపోవునుకర్మ
అగ్నిగాల్చెడి చిన్న అడవిరీతి

తే॥ పట్టవలెనయ్య సద్గురు పాదములను
నమ్మవలెనయ్య గురుమాట నమ్మకముగ
నడచువారలకీరీతి జరుగునవగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను ౬౪

సీ॥ మోచేతికినిముద్దు మొగ్గిపెట్టగవచ్చు
తనవీపు తాజూచి తాళవచ్చు
తలవెంట్రుకలు లెక్క తరచిపెట్టగవచ్చు
చెవులతో మాటాడి చెలగవచ్చు
తలతోడ నిలమీద తానడువగవచ్చు
యెగురవచ్చును పక్షు లెగిరినట్లు
కండ్లులేకనుచూపు కానవచ్చునుగాని
యేటిలోపల యినుక యెంచవచ్చు

తే॥ జరుపలేరయ్య జాగ్రత స్వప్నరీతి
జరిపి నటియించు జనులకు జగతియందు
యెముడు దరిజేరరాడయ్య యెరయమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ ౬౫

సీ॥ ఘటములోపలనుండు ఘనత దెలియగలేక
బొమ్మలాటనుజూడ బోవువారు
ఘటములోపలనుండు ఘనత దెలియగలేక
భాగవతముజూడఁ బరగువారు
ఘటములోపలనుండు ఘనత దెలియగలేక
తిరుపాళ్ళకునుబోయి తిరుగువారు
ఘటములోపలనుండు ఘనత దెలియగలేక
మొలకరాళ్ళకు సాగి మ్రొక్కువారు
తే॥ పెద్దలెందుకు యీరీతి ప్రేమతోడ
నెరుగజేసిన సౌఖ్యను యెఱగలేక
తిరుగులాడుట మనుజుల తిక్కయౌగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥
సీ॥ కాంతగానైననేమి ఘనతనొందగలేదె
సక్కుబాయిగనుండు సరసులార
గాజులమ్మినసేమి ఘనతవహించదె
చిక్కయ్యనెరుగరె శ్రేష్ఠులార
బెస్తకులమునబుట్టి పేరుబొందగలేదె
కామమ్మయనునట్టి కాంతమహిని
కమ్మకులమునబుట్టి ఘనతవహించదె
కథవిల్పి లక్ష్మాంబ క్రమముగాను
తే॥ కష్టపడకున్న ఘనతను గాంచలేరు
దేహపోషణకష్టంబు త్రెంచివేసి
ఆత్మరక్షణ కష్టంబు అందుమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥

సీ॥ పరలోకమందున బాధలేకనుయున్న
అమ్మనా హరిశ్చంద్రు డాలి సుతుని
పరలోకమందున బాధలేకనుయున్న
పోదురా పాండవుల్ పురమువిడిచి
పరలోకమందున బాధలేకనుయున్న
సిబిమేనికండలు చెండబోడు
పరలోకమందున బాధలేకనుయున్న
కోలుచునా బుహ... ... నలుదు

తే॥ మనసుసాక్షికి మీరిన మార్గమెల్ల
శాస్త్రపద్ధతిమీరిన చలనమెల్ల
నరకమోరన్న నరకంబు నరకమనగ
ఆత్మసమ్మతి నారాయ ణార్యనిన్న॥ 88

కలిగెను సుతులంచు కడుసంతసంబేల
మరణమొందగదుఃఖ మానమేల
భాగ్యమొచ్చెడివేళ బహుసంతసంబేల
దుఃఖమేలనులేమి దూకుచుండ
తనకు యవ్వనమంచు దౌర్జన్యమేలను
ముసలితనమురాగ మూర్ఖసేల
వాగ్ధాటిగలవాడు వదరిపలుకగ నేల
వయసు మూదిరిన వెనుక వణుక నేల

తే॥ కోరినంతనె భాగ్యంబు కూడబోదు
కలుగవలెనన్న సుతులును కలుగబోరు
దారికడ్డంబు యివినమ్మ తప్పయనగ
ఆత్మసమ్మతి నారాయ ణార్యనిన్న 89

సీ॥ యెఱ్ఱచీమలు కేతి కెగబారినట్లుగా
యెఱుగనేరరు బ్రహ్మ మెట్టినరులు
యెఱ్రనీళ్ళకుచేప లెగబ్రాకినట్లుగా
యెఱుగనేరరు బ్రహ్మ మెట్టినరులు
తేనెతాగుటకొఱకు తిరుగు ఈగలరీతి
యెఱుగనేరరు బ్రహ్మ మెట్టినరులు
పేదవారలుభాగ్య పేరాసబడురీతి
యెఱుగనేరరు బ్రహ్మ మెట్టినరులు

తే॥ గంజికుండకు చీమలు కమ్మినట్లు
బురదలోపల మత్స్యంబు పూడినట్లు
కష్టమనియెంచి సుఖమును గాంచరనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 70

సీ॥ బ్రహ్మ క్షత్రియ వైశ్య వరగశూద్రులటంచు
పలికె వేదమునాల్గు భాగములను
వేదవాక్యమురీతి వెలయుటనిజమైన
నాల్గుజాతులుగల్గి నడువవలయు
నడచుటలేదయ్య నాల్గువిధములుగాను
పదివేలు విధములై పరగగలిగె
యొక్కడి పదివేలు యెంచశక్యముగాదు
కోటానుకోటులై కూడగలిగె

తే॥ ఏమికల్పించె అవివేక మెంతజేసె
వేదవాక్యము తప్పునా వెట్టిగాక
పరమగూఢంబు నిదివీడ భాగ్యమనగ
ఆత్మనమ్మితి నారాయణార్యనిన్ను॥ 71

సీ॥ సాలిజంగమజాండ్ర సాతానిబల్జులు
గొల్లకమ్మలురెడ్లు కుమ్మరులును
బోగమీడిగకుర్క బుడబుక్కదొమ్మర
బండసాములయెరుక బ్రహ్మకులము
యానాదిచెంబడి యాలమకప్పలవడ్డి
కంసాలిమంగలి కమ్మగులును
బొందిలిబట్రాజు బోయసుకాలి
మాలమాదిగచెంచు మరాటిబెస్త
తే॥ రజకగంధర్వదాసర నిరాజ్యమందు
అరరెయీశకపటనాటకం బరసిచూడ
పరగబొందెలేరు పరమాత్మయొక్కటన
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను 72

సీ॥ యెలుకలుయేనుగపులుల్ యెనుములెద్దులజిరిక
తోడేంళ్ళుపందులు దుప్పులొంటె
కుక్కపిల్లులుగాడ్దె గుఱ్ఱంబునక్కలు
సీమకుక్కచిఱుత సింహములును
గొఱ్ఱెకోతులుమేక కుందేళ్ళుమెంటవల్
కస్తూరిమృగములు కణుతలిత్తి
ముంగిసముచ్చుంగి ముష్లపందియుడుత
యుడుముతొండయుబల్లి నూసరెల్లి
తే॥ అరరెయీశకపటనాటకం బరసిచూడ
పరగబొందెలువేరు పరమాత్ముడొక్కడె
ఆవెడివాక్యంబురీతిని అరయుమనగ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను 73

సీ॥ కాకికోవెలచిల్క కౌజుకొంగయునెమలి
గుడ్లగూబలుగద్ద కోడిచిలువ
పమిడికంటెపిచుక పాలపిట్టలుంకి
గోరంకికొక్కెర గూడబాతు
నల్లంచినకచిత్ర నారాయణాపక్షి
కంకణజీరంగి కంపకోడి
గిజిగాడిసాళువ గిన్నికోళ్ళను డేగ
పొట్టిబాతులుగువ్వ బోరవంకను
తే॥ అరరెయీకపటనాటకం బరసిచూడ
పరగబొందలువేరు పరమాత్ముడొక్కడే
అనెడివాక్యంబురీతిని అరయుమనగ
ఆత్మనమ్మితినారాయణార్యనిన్ను 74
సీ॥ వెలగవేపియువేప వెదురుచింతయుజువ్వి
మఱ్ఱిజిఱ్ఱినమునగ మామిడవిశె
చందనముచందనము చౌకబూరగమద్ది
పొన్నపొగడజనిమ్మ పునుగుజామ
టేకిటూకియుతుమ్మ టెంకాయకుంకుడు
నేరేడుమారేడు నెద్దివద్ది
పనసరేగునుతాడి పచ్చారిగన్నేరు
అరటియీతయువిప్ప ఆరెగొట్టి
తే॥ అరరెయీకపటనాటకం బరసిచూడ
పరగజన్మంబులొక్కటే ఫలితమేరు
అనెడివాక్యంబురీతిని అరయుమనగ
ఆత్మనమ్మితినారాయణార్యనిన్ను 75

సీ॥ గుడ్డిమూగఘుః కుంటి గుజ్జారితనమును
చెముడుః నడ్డియుగూను చిబ్బరలలు
యెచ్చిపిచ్చియు వెఱ్ఱి యెతిమతస్థైత్యము
గొడ్రాలునత్తియు గుబలకమ్మ
మందమతిమూఢత్వ మరుప్రసంగియురంకు
తొట్రిమొఱ్ఱియుబొల్లి దొంగతనము
కఠినముదుర్మార్గ కపటంబులివిగల్గు
పాపకర్మకులభ్య ఫలితమిదియు

తే॥ అగరెయీకపటనాటకం బరసిచూడ
పరగజన్మంబునొక్కటే ఫలితమేరు
అనెడివాక్యంబురీతిని అరియుమనగ
ఆత్మఃసమ్మితినారాయ ణార్యనిన్ను

సీ॥ శాంతశమదమంబు సత్యంబునుగుణంబు
సిరియుసంపదమంచి శివునిభక్తి
నిశ్చయముఆనంద నిపుణతనిష్కపట
నీమంబువ్రతములు నిత్యమానంద
భూతదయాజ్ఞాన పుణ్యదానంబులు
భేవరహితముచాల బీదరక్ష
దేహసౌందర్యంబు తెంపునధైర్యంబు
పుణ్యకర్మకుఫలము పుడమినిదియె

తే॥ అరరెయీకపటనాటకం బరసిచూడ
పరగజన్మంబునొక్కటే ఫలితమేరు
అనెడివాక్యంబురీతిని అరయుమనగ
ఆత్మసమ్మితినారాయ ణార్యనిన్ను

సీ॥ యీడప గాలికి నీతాకు రాలునా
చలిగాలికోసకు నా చెట్టురాయి
ఊగగట్లు నెమాగ్గను ఉపంత పూపులతోడ
బాలక బోవు నెగ జమ్మ్మ శుపక మునకు
నముక పోవు నెగిని తెగరు కూమలతోడ
పెళ్లబారు నెతయల్ వెండి కరచి
చేతితో విసరంగ చమరుచే మేఘంబు
భూమి మీదకు నెలు నె పుడమి యువాగ్వ
శ్వాత్ర పెట్టిన అపరోక్ష జ్ఞానిగాను ప్రభు
చలనము లేని స్వాత్మ స్వయము తొలగ బోడు
కోటి కోకాలు యీ తీరు కదురుచునగ
ఆత్రేయ మిత్రుని నారాయణ ఛాత్ర వినుము 78

సీ॥ అలహాణశ్యాంశ్యవ కాగాధినందనుం
చిట్టి యశ్వానమిత్ర్య దెంచి మాపే
నతిని దెందేరని మిత్రు తనిభావమందున
సాధ్యుడౌనో కష్ట మెంత బెట్టి
గోపస్త్ర కులమిత్రు గొప్పగా తానెషు
నిట్టి రూపున నో కష్ట మెంత బెట్టి
సారంగ పేరు నెంచె జనసంచు చిత్రాంగి
నిట్టి యస్యానకష్ట మెంత బెట్టి
తే॥ తన్ను లేకున్న కర్త్రుని తెరిగి లేరు
గానశత్రుని మిత్రుగా గాంచపలయు
శాంతమును నష్టంపక యొపో జగతి యనగ
ఆత్రేయ మిత్రుని నారాయణ ఛాత్ర వినుము 79

సీ॥ సూదిబెజ్జమునందు జొప్పించవంటెను
సాధ్యంబుగాదయ్య జగతియందు
గోవుపాలనుపిండి గోసంటికెక్కించ
సాధ్యబుగాదయ్య జగతియందు
తనకుగగ్గినమతుల తనలోననిమిడింప
సాధ్యంబుగాదయ్య జగతియందు
కేటివెల్లువత్రిప్పి వెనుకకునడపించ
సాధ్యంబుగాదయ్య జగతియందు

తే॥ షడ్గుణంబులువీటితో సమముగాదె
గుణములారుటెనిలయందు కూల్చివేయ
జన్మరహితంటునిలయందు జయమునంగ
ఆత్మసమ్మిత్రి నారాయణార్యన్న॥

సీ॥ బ్రహ్మాండపాంతయు పాలించుపరమాత్మ
జీవుడనేనంచు చెప్పగలిగె
అనందమునునెపుడు అనుభవించెడిబ్రహ్మ
జేనిదుఃఖబు అందగలిగె
రూపనామములేని రూపాంతకుండిల
ఖండరూపముదెత్తి గడుపగలిగె
ఈ వికారములేని యేకాక్షరుండిల
అఖిలవికారంబు లంటగలిగె

తే॥ తెలిసితెలియనివారికి తెగనిగోడవ
తెలియవలనయ్యగురునిచే తేటపడగ
తెలియనటువంటివారికిఁ తిక్కయనగ
ఆత్మసమ్మిత్రి నారాయణార్యనిన్ను

సీ॥ అయోధ్యాద్యవిడి రాము డడవికేగినరీతి
పరిపూర్ణమిడియాత్మ బయలుదేర
నలరాజు ఋతుపర్ణు నమ్మికొలచినయట్లు
అజ్ఞానమునకొగ్గి ఆత్మయుండె
చండాలుడా హరిశ్చంద్రుదిట్టినయట్లు
నాత్మయింద్రియములకు నణగియుండె
శివరూపమును మాను దక్షునికైవడి
ఆత్మమాంసపు దేహ మందగలిగె
తే॥ నలుడు తనరాజ్యపదవికి నరగినట్లు
మరలమహినేలు హరిశ్చంద్రు మాదిగాను
జరుగవలెనయ్య యిహమిడచి సత్యమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 82

సీ॥ మహిమీదభాషలు మతములెన్నగమనకు
తరముగాదిలలోన తరచిచూడ
కన్నడమింగ్లీషు ఘనతురకము తెనుంగు
అరవసంస్కృతభాష లవనిలోన
శివబౌద్ధపాషండ శ్రీవిష్ణుమతములు
క్రైస్తుమహమ్మదు క్రమము గాను
రామానుజాహిందు రాజమతములయంచు
పలుకుజనులకు లేదు పరమపదవి
తే॥ యిట్టిమతభాషలిలయందు యెంచలేరు
మతములెన్నయినగుణముల మాన్పలేవు
మతములేనట్టిదే జ్ఞాన మహిమయనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ ౮౩

సీ॥ మనసునిలుకడఁజేరు మార్గంబుగనుగొన్న
ఇతరమతములతాను యెంచబోడు
మనసునిలుకడఁజేరు మార్గంబుగనుగొన్న
అన్పృతంబులనాడ నరుగబోడు
మనసునిలుకడఁజేరు మార్గంబుగనుగొన్న
అన్యజీవులజంప నరుగబోడు
మనసునిలుకడఁజేరు మార్గంబుగనుగొన్న
తనువృశృంగారంబు తాల్చబోడు
తే॥ కావనిటువంటిదారిని గాంచువారె
పెద్దలగుగాక నితరుల పిలువరాదు
అనుభవంబునుమాటల కందదనగ
ఆత్మనమ్మతి నారాయ ణార్యనిన్న॥ 84

సీ॥ పంచభూతమువల్ల పంచేంద్రియములాయె
పరగనైదునుద్రవ పంచమాయె
కన్నుముక్కునునోరు కర్ణంబుకాయంబు
పంచాక్షరనుచును పలుకుబుధులు
పంచాక్షరమునెప్డు పఠనచేయుచునుండె
అయిదునుతమచేత అణుగగలవు
అయిదునొకటిగజేయు అతడెపోజగజెట్టి
పట్టినయీపట్టు పట్టవలయు
తే॥ యిట్టిమర్మంబుతెలియుట కిలనుజనులు
భూతిరుదాక్షిజడలను పొందుగోరు
వున్నలేకున్ననొకటైయెవుండునవగ
ఆత్మనమ్మతి నారాయ ణార్యనిన్న॥ 85

సీ॥ రుద్రాక్షలకు జ్ఞాన రూపంబు కలదన్న
గజరాజు రుద్రాక్ష కట్టలేదు
భూతి బూసిన జ్ఞాన పూర్ణులౌననియన్న
సారంగధరుడెప్డు సలుపలేదు
జడలు పెంచుటవల్ల జన్మరహితంబన్న
జనకజ యేపాటి జడలు పెంచె
కాషాయములవల్ల కల్గు మోక్షంబన్న
కట్టెనా మార్కండు ఘనుడు ముందు
తే॥ కోర్కెతో వేయు వేషంబు కుటిలమన్న
తనకు తా వచ్చు వేషంబు తాల్పవలయు
కపటవేషంబు నిజమును గాంచదనగ
ఆత్మనమ్మితి నారాయణార్య నిన్ను ౮౬

సీ॥ అత్తమామనుదిట్టి అవని బ్రతుకుటకన్న
వసనాభి దినిజీవ మొదలవచ్చు
మగని మరదులదిట్టి మసలుచుండుటకన్న
భక్షించగ క్షేత్ర పప్పు మేలు
అన్నదమ్ములదిట్టి అవని బ్రతుకుటకన్న
పురివేసుకుని భువి నొరుగవచ్చు
స్త్రీపాత్ములను పేర బరగుచుండుటకన్న
పరులెరుగక నుభావి బడుట మేలు
తే॥ పురుష స్త్రీ జాతులెవరైన పుడమినిట్టి
జీవనము గాంచి నిలనుండు జీవికన్న
త్రాగుటయు మేలు విషమును ధరణియనగ
ఆత్మనమ్మితి నారాయణార్య నిన్ను॥ 87

సీ॥ శివశివా శివశివా శివశివాయనువారు
శివలోకమందునా వెలుగుచుండు
హరిహరీహరిహరీ హరిహరీయనువారు
వైకుంఠపురమునా వరలుచుండు
రామరామా రామ రామయ్యాయనువారు
పుణ్యలోకమానందు పొరలుచుండు
కృష్ణకృష్ణాకృష్ణ కృష్ణయ్యాయనువారు
విష్ణులోకమూనను వెలయుచుండు
తే॥ జగతిలోపలగలయట్టి జనులలోన
నెవ్వరైనను నీరీతి నెరుగగల్గి
భజనచేసిన సౌభాగ్య పదవియనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను॥ 83

సీ॥ భక్తులగాపాడి పదవులిచ్చెడిదివ్య
నారాయణునెల్లప్డు నమ్మరయ్యా
సాధులగాపాడి సౌఖ్యంబులిచ్చెడి
నారాయణునెల్లపుడు నమ్మరయ్యా
దానులగాపాడి దరిచేర్చుదేవుడు
నారాయణునెల్లపుడు నమ్మరయ్యా
కవివరులగాపాడి కరుణజూపెడిస్వామి
నారాయణునెల్లపుడు నమ్మరయ్యా
తే॥ భాగ్యభోగంబులిలగోరు పాపజనులు
మోక్షమనపెద్ది యెరుగరు మూఢజనులు
కష్టమొకడ తేరుమార్గంబు గాంచరనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 84

సీ॥ కోడిపెట్టతో సమము గురువుగా నెంచుకి
కోడిపిల్లలు శిష్య కోటులెంచు
వేదవాక్యముల నిడి పెరువుదిబ్బలు త్రొక్కి
తమపిల్లలకునిచ్చు తత్వబోధ
అజ్ఞానమను గద్ద నటుదూరమున జూచి
భద్రమని పిల్లలకు భయము దీర్చు
పారియమొచ్చినతోడ పారదోలును గాని
పిల్లగద్దకు మధ్య పెట్టబోదు
తే॥ మంచిహితగురువు శిష్యుల మహిని గాంచి
కలిగి స్వాతబుద్ధిపరము గాంచువరకు
ఃడడు సద్గురువునీ వెరుగుమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 90

సీ॥ రాజ్యంబులేలిన రాజులందరుయేరి
మనముచ్చటలుయెంత మానరయ్యా
గ్రంథంబులన్నియు కల్పించుకవులేరి
మనముచ్చటలుయెంత మానరయ్యా
మాటతప్పనియట్టి మహిపతులేరయ్యా
మనముచ్చటలుయెంత మానరయ్యా
వెయ్యేండ్లు బ్రతికిన వేత్తలందరుయేరి
మనముచ్చటలుయెంత మానరయ్యా
తే॥ అట్టిమహాసీయులందరు అరగినారె
మాలపోలికివూరిలో మాటలేల
అనెడిసామ్యంబు మనబ్రతుకు అరయుమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 91

సీ॥ కాళ్లు చేతులు లేని కరిమొండె మైనను
బ్రతుక జూచును యోర బహుదినాళ్లు
సిరిసంపదలు పోయి చీకాకుపడుచున్న
బ్రతుక జూచును యోర బహుదినాళ్లు
తినుటకన్నము లేక తిరుప మెత్తుచునున్న
బ్రతుక జూచును యోర బహుదినాళ్లు
ఐశ్వర్యమును బోయి అపకీర్తి పాలైన
బ్రతుక జూచును యోర బహుదినాళ్లు
తే॥ యిదియె జన్మంబునకు నోర హేతువయ్యె
యింత తాపత్రియమె గాని యిడదు యముడు
చచ్చువారలు పూరక చావరనగ
ఆత్మనమ్మృతి నారాయ ణార్యవిన్న 92

సీ॥ కులకాంతశయ్యపై కూడియుండెడివేళ
పాలుమాలిక చేయు పాడునిద్ర
పరస్త్రీల శయ్యపై పవ్వళించినయపుడు
అంతు లేదురనిద్ర అంటరాదు
పద్మాసనము వేశి పరమాత్మ స్మరియింప
అప్పుడె మరపించు ఊగనిద్ర
చోరత్వమున కెళ్లి సొత్తులెదకెడివేళ
భస్మమైపోవు నా పాడునిద్ర
తే॥ జ్ఞానమునకు నజ్ఞాన కాండమునకు
మంచిమాటకు నిలచెడ్డ మాటకును
చలము గలదన్న నివి రెండు సవతులనగ
ఆత్మనమ్మృతి నారాయ ణార్యవిన్న 93

సీ॥ బాల్యమందున నాట పరుగులెత్తుచునుండు
తీరికెప్పుడు లేదె తిక్క మనస
యౌవ్వనంబున స్త్రీల యాగడంబులనుండు
తీరికెప్పుడు లేదె తిక్క మనస
కౌమారమున నగల్లు కర్మసంసారంబు
తీరికెప్పుడు లేదె తిక్క మనస
వార్ధక్యమందున వణకు గోణుగులునుండు
తీరికెప్పుడు లేదు తిక్క మనస

తే॥ యిట్టి జన్మంబునందజ్ఞాన మిదువకున్న
తీరికింకెప్పుడుండునే తిక్క మనస
మంచి గలిగించు గురువెదుక మార్గమునగ
ఆత్మవిమ్మృతి నారాయ ణార్యనిన్ను

సీ॥ కవిత్వ వ్రాసినుతికెక్కి ఘనతబొందినగాని
మనసునిలుకడలేక మంచిలేదు
రామకోటియువ్రాసి రామభజనలు చేయ
మనసునిలుకడలేక మంచిలేదు
అమరనిఘంటులు అరమెరిగినగాని
మనసునిలుకడలేక మంచిలేదు
గోదానభూదాన కోట్లు చేసినగాని
మనసునిలుకడలేక మంచిలేదు

తే॥ కోర్కెతోచేయు ధర్మంబు గొప్పదైన
కొద్దిఫలితంబుమాత్రము కూడివచ్చు
భగవదర్పితముగజేయ ఫలమనంగ
ఆత్మవిమ్మృతి నారాయ ణార్యనిన్ను

సీ॥ చీట్లాటపైమది శివునియందుంచిన
చిక్కదా మోక్షంబు చిటికెలోన
పరస్త్రీలపై ప్రేమ పరమాత్మపైనుండ
చిక్కదా మోక్షంబు చిటికెలోన
గృహకృత్యములయాశ గురునియందుంచిన
చిక్కదా మోక్షంబు చిటికెలోన
ఐశ్వర్యములదయ ఆత్మయందుంచిన
చిక్కదా మోక్షంబు చిటికెలోన

తే॥ చోరుడొక్కడు కొండంబు చొచ్చువేళ
యెంతజాగ్రత్తనుండునో యెరిగినీవు
యింద్రియంబులనారీతి యెరుగుమనగ
ఆత్మసమ్మతి నారాయ ణార్యనిన్ను॥ 96

సీ॥ సతిసుతులపోషించ సకలపాపముజేయు
చచ్చిపోయినవెనుక చాకు లెవరు
ధనధాన్యములుబహు తాపంబుననుదాచు
తానుచచ్చినవెనుక దాచు లెవరు
హితస్నేహితులంచు బహుసంతసమునుండు
జీవమిడిచినతోడ స్నేహ మెవరు
భార్యతప్పులుచేయ పగబట్టిసాధించు
పరలోకమునకేగ భార్యయెట్లు

తే॥ అష్టబంధనలో కట్టె నారమాయ
పక్కబంధనమిడదీయు వరకుచాల
కష్టమికలేదు సులభంబు గాంచుమనగ
ఆత్మసమ్మతినారాయ ణార్యనిన్ను [illegible]

సీ॥ ఆలుపిల్లలుతనకు ఆనగియుండకయున్న
సంసారమదిగొప్ప సాగరంబు
అన్నదమ్ములుతనకు ఆనగియుండకయున్న
సంసారమదిగొప్ప సాగరంబు
సిరిసంపదలుబోయి చిక్కులొచ్చినతోడ
సంసారమదిగొప్ప సాగరంబు
పేదతనమున భాగ్య పేరాసగలిగిన
సంసారమదిగొప్ప సాగరంబు

తే॥ సప్తజలధులనీదియు దైవవచ్చు
యిట్టిసంసారమొకఘంటయీదరాదు
ధనముయీకష్టమును దీర్ప దైవమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 98

సీ॥ కాశిరామేశ్వరం కాళహస్తియుకంచి
తిరుపతయణాచల తిరువళూరు
శ్రీశైలవిరుపాక్ష శ్రీపండరీపురి
సంఘంబుమధురయు తుంగభద్ర
పాపవిమోచనా బదారిచలంబును
త్రిపురాంతకముకోటి తీర్థవాది
శ్రీరంగమయోధ్య శ్రీరామతీర్థంబు
పంగిరిగిరంఘిల్లి గంగయమునగ

తే॥ తిరిగిచూచుటమంచిదే తెలివిగల్గి
యేమియీస్నానఫలితంబు యేమియుంచు
రెండుకేప్పరచిరో పెద్ద లెరుగుమనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 99

సీ॥ రాచకురుపులు మేహ కణగందులు మొలలు
గజ్జదుగదయు శైత్య గావకోపకు
తలనొప్పిజ్వరములు దామరకజన్నెలు
కడుపునొప్పియు కల్లు కంఠకలక
కీళ్లనొప్పులులూట్లు కిసురుపోటు నూజలుబు
మలబద్ధకము చురుకు మడిమిపోట్లు
పెద్దరోగము చప్పి పిత్తవాతంబులు
శూలనొప్పులు పాదలు నుల్లదిండ్లు

తే॥ చీము నెత్తురు మాంసంబు చేరినట్టి
యట్టి జన్మంబు పై మోహ మెంతగలిగె
మత్తునిదువసకునిది తెలియ మనుగుయనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 100

సీ॥ ధనము సంపాదించి ధరమేటియగానన్న
ఆలకుబేరసికన్న అధికమున్న
చదువు చదివియు జగతి సాధించవలెనన్న
శారదతో సాటి చదువబోరు
సౌందర్యమున నేను జగతి కెక్కువయన్న
మన్మధునసరిరూపు మహిని లేరు
భుజబలాఢ్యము చేత భువి నేలెదమనుకున్న
సమయకుండునె కాలయముని చేత

తే॥ ధనము శౌర్యంబు చదువుకు ధరణిలోన
అధికుడని చెప్పు లోకంబు అంతులేదు
వరగ ప్రహ్లాదపదవియే పదవియనగ
ఆత్మనమ్మితి నారాయ ణార్యనిన్ను 101

సీ॥ ధనధాన్యములమద తగలకుండినగదా
గురువులమేమంచు కులుకుటకును
అగనికనకము వెండి కాశనిడచినగదా
గురువులమేమంచు కులుకుటకును
వాదువీరనునట్టి వైరమిడచినగదా
గురువులమేమంచు కులుకుటకును
జింహాగుహ్యము రెండు చెదరకుండినగదా
గురువులమేమంచు కులుకుటకును
తే॥ యిదియెఅజ్ఞానమనునట్టి దిలనుమాయ
జీవుడను పేరుదీనికే చెలగుచుండు
వీటివిడిపించ దేవుడై వెలయునవగ
ఆత్మనమ్మ్రతినారాయ ణార్యనిన్ను 102

సీ॥ మంచిమాటలు బైట మాట్లాడగనువచ్చు
కపటంబుమదిలోన కలుగవచ్చు
పరులకుధర్మంబు బాగ జెప్పగవచ్చు
తామబీదలగొట్టి తరుమవచ్చు
శాస్త్రపద్ధతులంత చదివిచెప్పగవచ్చు
తానునుగుణము లేక తప్పవచ్చు
గురుపుత్రులటంచు కులుకుచుండగవచ్చు
జారచోరము లెల్ల జరుపవచ్చు
తే॥ మాటలెప్పుడు కపటంబు మాన్పలేవు
చదువులెప్పుడు గుణముల చంపలేవు
వకరకోరకేయు వేషంబు వలదవంగ
ఆత్మనమ్మ్రతి నారాయ ణార్యనిన్ను 103

సీ॥ మేమధికమంచును మిట్టిపడుటేలను
మరణంబులేకుండ మానగలరె
మేమధికమంచును మిట్టిపడుటేలను
మలమూత్రములురాక మానగలరె
మేమధికమంచును మిట్టిపడుటేలను
మాంసదేహము వేరు మార్చగలరె
మేమధికమంచును మిట్టిపడుటేలను
ఇంద్రియవ్యాపార మీడగలరె
తే॥ జననమరణంబులునుసర్వ జనులకొకటె
అగ్నినీరుకుపృథివికి అంటులేక
నరులకంటనసాధులు నగుదురనగ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను 104

సీ॥ మేలుకొనుమోజీవ మేలుకొనుమోజీవ
చూపుతక్కువగాక చూడునపుడె
మేలుకొనుమోజీవ మేలుకొనుమోజీవ
కరచరణములుపుష్టి గలుగునాడె
మేలుకొనుమోజీవ మేలుకొనుమోజీవ
చెవులకుశబ్దంబు చేరునాడె
మేలుకొనుమోజీవ మేలుకొనుమోజీవ
తెరుపుమరుపులులేక తిరుగునాడె
తే॥ పూతకర్రయుచేపట్ట కుండునాడె
కుక్కిమంచంబులోచేర కుండునాడె
మేలుకొనువాడుజగమున మేటియనగ
ఆత్మనమ్మితినారాయ ణార్యనిన్ను 105

సీ॥ లాలిపాదవిదిష్య లాలిపాదవేదివ
లాలినారాయణా లాలియంచు
లాలిభక్తులపాల లాలిరత్నముమాల
లాలినారాయణా 'లాలియంచు
లాలివరములదొరవు లాలిగురువులగురువు
లాలనారాయణా లాలియంచు
లాలిముక్తికిదాత లాలియుక్తికిదూత
లాలినారాయణా లాలియంచు

తే॥ లాలిమోపరమానంద లాలిలాలి
లాలిపరిపూర్ణగుణనిధి లాలిలాలి
అనెడిపుణ్యులుమోక్షాని కర్హులనగ
ఆత్మనమ్మితినారాయణాకారనిన్ను 108

సీ॥ అజ్ఞానమునుబాపి ఆనందమొసగెడి
గురుస్వాములారతి కొనుడుకొనుడు
జీవభావముబాపి చెలగిబ్రహ్మముజూపు
గురుస్వాములారతి కొనుడుకొనుడు
పూర్వవ్యాధిశోకంబు వుపముచెల్పెడిస్వామి
గురుస్వాములారతి కొనుడుకొనుడు
జన్మరహితముగల్ల జాడదెలిపెడిదేవ
గురుస్వాములారతి కొనుడుకొనుడు

తే॥ కొనుడువోస్వామిహారతి కొనుడుకొనుడు
పచ్చకర్పూరమునుమాయ బ్రజ్ఞయునిడి
పళ్లెరమునందుహారతి పట్టుమనగ
ఆత్మనమ్మితినారాయణాకారనిన్ను 107

సీ॥ పెనుమల్లివంశంబు మునిపాల గోత్రము
పంటకులంబున వరగుణుడులు
రమణసుబ్బారెడ్డి క పూంబకును నేను
ఆగాత్మజుడనూర, యాఖ్యుడగుదు
నారాయణార్యనీ పేర నీశతకంబు
గావించితిని గాని కవిని గాదు
గురువు చెప్పినమాట మరలిచెప్పితి గాని
గొప్పమెప్పులుగోరి చెప్పలేదు
తే॥ వాదభేదంబు క్రోధంబు వదలువరకు
నేను నీవను తత్వంబు నిలుచువరకు
దేవ యీ శతకమున్నీవు గావుమనుచు
ఆత్మ నమ్మితి నారాయణార్యనిన్ను

శ్రీ

(నారాయణార్య శతకము)

సంపూర్ణము

సింహపురి ముద్రాక్షరశాల, నెల్లూరు.